సత్య భామ పరిణయం

కాం. 754.

సత్రప్రభూపద్యమాల.

ఇది

శ్రీరాజా గోడె నారాయణగజపతి

రాయనింగారు

C. I. E. వారి

సెలవుప్రకారము

విశాఖపట్టణంబున

ఆర్షముద్రాశాలలో

[illegible]పర్యాయము ముద్రింపఁ

బ్రచురింపంబడియె

1894.

Publisher Sri Rajah G. N. Gajapati Row C. I. E

Printer D Guranna.

సత్రప్రభూపద్యమాలి.

ఇది

శ్రీరాజా గోడే నారాయణగజపతి

రాయనింగారు

C. I. E. వారి

సెలవుప్రకారము

విశాఖపట్టణంబున

ఆర్షముద్రాశాలలో

మూడవపర్యాయము ముద్రింపబడి

ప్రచురింపంబడియె

1894.

Publisher Sri Rajah G. N. Gajapati Row C. I. E

Printer D. Guranna.

అవతారిక.

విరోధిసంవత్సరమందు మొదటిభాగములో నాకువాల్తేరులో ప్రబలమైన కాయిలాచేసి దైవానుగ్రహమువల్లనివృత్తించినది- అట్టిదశలో నుండుదగిన యాతురతతో భగవంతునియొక్క అపారకారుణ్యమును ఆయనమహిమను నేను చింతింపుచుండగా ఇంకను నాకుబలము రాకమునుపే ప్రార్థనాపూర్వకమయిన కొన్ని పద్యములు చేయించవలెనని బుద్ధిపుట్టి సంస్కృత దేశ్యాంగ్లేయ గ్రంథములఆకలింపునుబట్టియును నాయనుభవమునుబట్టియును కల్పనలనిచ్చి పద్యములు చేయవలయుననినా సుహృదులును కవిశిరోమణియును శ్రీవత్సగోత్రోద్భవుండును రామస్వామిభూసురతనూజుండును అనుగొండ వెంకటశాస్త్రిగారిని ప్రార్థించంచగా ఆయన లక్షణసంయుక్తమైన ఛందస్సుతో సత్ప్రభూ అనేసుతీ (ఉన్నాడు) అనేమహావాక్య నామాంకితముగా ౩౦ పద్యములు నాతాత్పర్య ప్ర

కారము రచించెను- అది మొదటిమారు ఆసంవత్స
రమున నేఅచ్చువేయించబడెను- తిరిగియు మరి 3౦
పద్యములు అటువంటి కల్పనలనిచ్చి ఆయన చేత నే ఖ
రసం॥రములో చేయించి అప్పుడు అచ్చువేయించు
టమైనది- ఇప్పుడు తిరిగియు మరికొన్ని సవరణలు ఇ
చ్చి ఆయన చేత నే కొన్ని పద్యములను తిరుగమార్పు
చేయించి ఈ జయ సంవత్సరములో మూడవ పర్యా
యము సత్ప్రభూ పద్యమాల అచ్చువేయించడమ
యినది- ఈ సత్ప్రభూ పద్యమాల భగవంతుడు
సృష్టికర్తయనియును అధిపతియనియును శాసన
కర్త యనియును సమస్త మంగళప్రదుడనియును
నాశ రహితుడనియును మనుష్యుడొకనికొకడు స
హజన్ముడనియును పరస్పర సహాయుడు అగుట
యె కాకుండ ఆత్మవత్సర్వభూతాని అనునట్లు తనవ
లె మిగిలిన అన్నిభూతములను చూచుకొనవలెనని
యును ఆయన యొక్క స్మృతికలుగజేసికొనవలె
ననియును చెప్పుచున్నది- కాగా ఈసత్ప్రభూప
ద్యమాల అన్ని మతములవారికిని ఉపయోగించునని
నితలంచుచున్నాను- ఇది ఓంతత్ సత్ ప్రభువునకు
అమితాఘాస్పదుడనయినట్టియు కిల్బిషచిత్తుడనయి

నట్టియు నేను నామనస్సంతాపముతీరుటకు సమ
ర్పించుచున్నాఁడను.

జయసం॥ర శ్రావణశ ౧ గురువారము 1894 సం॥ఆగష్టు తే 2 ది.	గోడే నారాయణ గజపతిరాయుఁడు.

ఓంతత్ సత్.

సత్ప్రభూపద్యమాల.

ఉ॥ ఆదినొకండవై వెకల యన్యమొకించుకయై
న లేమనీ। వాదటసర్వసృష్టినిచయం బొనరించి
న మేటివంచు ని। న్వేదశిఖల్ నుతించుగద నిత్య
ము జ్ఞాన మనంతముగా శివం। బాదిమ బ్రహ్మమై
న నిను బ్రాంజలిజేసి నుతింతు సత్ప్రభూ॥౧॥

శా॥ సర్వాభిజ్ఞుని సర్వశక్తియుతునిన్ స
ర్వాశ్రయున్ సర్వగున్। సర్వాదేశవు నద్వితీ
యునొకనిన్ స్వచ్ఛందునిన్ బూర్ణునిన్। సర్వ
స్థావరజంగమాత్మక జగత్సంధాయకున్నిష్కలున్।
నిర్వేల ప్రవిభాసి దివ్యమహిమున్ నిన్గొల్చెదన్
సత్ప్రభూ॥౨॥

చ॥ నిరవధికంబు నిస్తులము నీలమమూతన్
మ నేకగోళసం। భరితమువాయుపూర్ణమునభం
బది దానుదయింప హేతువై। బరగుననంతు ని

వరలుప్రభామయు సర్వవిభుణ్ మహాత్ము నె। న్నెరుగగ జేయుచున్నదిగదే జగదేక శరణ్య సత్ప్రభూ॥౩॥

మ॥ ఘనమైవతిశాలు నీనిదేశమున నేకస్థాయినై చుట్టునుం జనుగోళంబుల శాస్త్ర చండతర తేజంబుం బ్రసాదించి చె। ల్వొనరంజేసిన యంశుమాలి తెలుపుణ్ జ్యోతిర్మణియుణ్ శాశ్వతుం। దనకున్ సంభవ హేతువాద్యునినినున్ తథ్యంబుగా సత్ప్రభూ॥౪॥

చ॥ బరువడి మొగ్గవేయుఁగతి ప్రత్యహముం జనుభౌమగోళము। రరుచులగప్ప జీకటులు గ్రొమ్ము నిశిన్నిజదీప్తిమించియుఁ। బరమున తారలాప్తను భవత్కరుణామృత బిందుజాలము। ట్లరయఁగ నింతకుణ్ ప్రభుడ వాద్యుడవాద్యుడవీవె సత్ప్రభూ॥౫॥

ఉ॥ చల్లనికాంతిచేత సుధజల్లుభగోళవిభుండురాత్రులం। దెల్ల వెలుంగుచుండు రజనీశుడు దానుదయింపహేతువై। సల్లలితప్రసన్నతయు సంతత సౌంద్ర్యకృపారసంబు రం। జిల్లగజేయు నిన్నెరుగజేయుగదే జగదేకసత్ప్రభూ॥౬॥

చ॥ అరయఁగ గోళజాలమున నల్పము శైలనదీ
మహీజసం। భరితము నేకనక్రఫణి మత్స్యపరీత మ
హార్ణవాఢ్యమై। నరమృగపక్షికోటుల దనర్చు మ
హీమయ గోళమెల్లఁ బె। ల్లరుదగుచున్న నీకలిమి
యందు లవంబన నొప్పు సత్ప్రభూ॥ ౭॥

మ॥ వరహీరంబులు కెంపులింద్రమణులున్
వైడూర్యగోమేధికో। త్కరమున్ బ[illegible]పుష్య
రాగములనంతంబుల్ నిధానంబులై। [illegible]యన్
కాంచన తారతామ్రములసంఖ్యంబుల్ మహా
ఖనిన్ మనో। హారముల్ మౌక్తికవిద్రుమాదులును
వాచాతీతమా విస్తరో। ర్వరసౌభాగ్యము నీకుఁ గల్మి
కి లవప్రాయంబగుఁ సత్ప్రభూ॥ ౮॥

శా॥ వేమారుం జరియింపుచుండు నహహా
విశ్వంభర న్నిసము। ద్దామంబై దగు నాజ్ఞ చేతను
వసంత గ్రీష్మ వర్షా శర। ద్ధేమంతర్తులు పిమ్మటన్ శి
శిరముఁ హేలాగతిం జూపుచుం। స్వామిన్ సర్వ
శరణ్యా నిన్మదిలో భావించెదన్ సత్ప్రభూ॥ ౯॥

చ॥ పికములు కూయ భృంగములు బెల్లుగ మ్రో
య శుకీకదంబవా। గ్వికసనమే యెడంబొలిచి వే
డ్కలు సేయ సుమావృతంబులై। సకలలతానికా

యములు చంద్రికగాయచిగుళ్లసత్ఫల। ప్రకరమ
మేయమైతరులబాయకమించు వసంతవేళ తా।
ఎకమహీతాజ్ఞ చేతగద వచ్చుచు నేగుచునుండు
సత్ప్రభూ॥౧౦॥

చ॥ కరమలర న్వసంత మతిక్రాన్త హేమన్తము
ఘర్మసమృద్ధి। స్ఫురితఫలౌఘతోషిత సుపోషితమ
ర్త్యశకుంతమై మనో। హరసుమసౌరభాసిలసమా
వృతసర్వదిగంతమైభవ। త్వరమనిదేశమూని
గదవచ్చుచు నేగుచునుండు సత్ప్రభూ।౧౧॥

చ॥ తపనుడు సస్యవేళలకు దాచుట కబ్ధిమహీ
గతాంబువుల్। విపులతరోగ్రదీధితుల బీల్చగనప్పు
డు భీష్మమైన గ్రీ। ష్మపుసమయంబె సంగగని చం
దనశీతలవాతపోతముల్। కృపవెలయింతువిభువ
నతృప్తిఘటింపగాదె సత్ప్రభూ॥౧౨॥

ఉ॥ నల్లనిమేఘజాలముదనచిజ్జగత్పరితాపమా
చిజ్జరం। జల్లుచుజీవకోటులకు జీవనమై దగునోప
ధీచయం। బెల్లనుపండజీవనము నియ్యగవార్షుకవే
ళ జూపునే। సల్లలితప్రభావమునుసన్నుతిసేయుచు
నుండుసత్ప్రభూ॥౧౩॥

ఉ॥ భూసతికిజ్ సువర్ణమయభూషలనన్ కల

మంపు సస్యముల్ । భాసుర లీలపండి గనుపట్టసుధా
రుచి నిర్మలోదక । శ్రీసముపేత వాహినులు నే
న్నలరన్ శరదాగమస్థితిం । జేసిన నీకృపారసము
చేల్పు మదిం భజియింతు సత్ప్రభూ ॥ ౧౪॥

చ॥ అళికులసంకులాబ్జగళ దచ్ఛరజోవిలసత్త
టాకముల్ । వెలయ జగంబు పై మిగుల వెల్లిగ గాం
భవత్కృపారసం । బొలికెనన సుధాకరమ
యూఖములొప్ప శరద్విలాసమున్ । నెలకొనజే
యు నీకరుణ నెమ్మది నెమ్మిదలంతు సత్ప్రభూ ॥ ౧౫॥

మ॥ అమృతచ్ఛాయ నమేయమై హిమసికా
యంబర్యనుం బ్రోకీస । ర్వమహీందోపగ సస్య
బాసరము లల్పంబై నిశల్ దీర్ఘమై । యిమరంజ
ల్లదనంపుకుప్ప బహుధాన్యక్షీరసౌభాగ్యవం । తము
హేమంతమునిచ్చు నీదగు కృపాధారంగదా
సత్ప్రభూ ॥ ౧౬॥

మ॥ విరళంబై ధరణీతలంబున హిమావిర్భా
వ గన్పట్టగా । సరియై యూష్మము శీతమున్ దిననిశ
ల్ సంధిల్లగా నిత్యభా । స్వరసౌఖ్యానుభవంబు
నొంది సకలప్రాణుల్ ప్రహర్షింపగా । సిరి
గాంచున్ శిశిరంబు నీదు కృపచే జెన్నొందుచున్

సత్ప్రభూ॥౧౭॥

చ॥ అనలుఁడు ప్రజ్వరిల్లును శీతాంశుఁడు వెల్గొ
నరించు వీచున। య్యనిలుఁడు వృష్టిపైకొలుపు న
భ్రములింద్రియముల్ మనంబువే।డ్కను పనిబూ
ని చేయునిజకార్యము లెవ్వనియాజ్ఞచేత న।య్యా
నఘుననంతు నాద్యునియామకు నిన్ను భజింతు
సత్ప్రభూ॥౧౮॥

చ॥ ఒరుల కదృశ్యుఁడయ్యుఁగనుచుండు వినం
బడడన్నియున్వినున్। మఱియునగోచరుం డఖిల
మానసముల్ దన కెంతయేనిగో। చరములుగాఁ
జేసికొను సర్వమెఱుంగు నెఱుంగరాఁడు దా।నరు
దుగ నెవ్వఁడట్టి మహిమాఢ్యుని నిన్ను భజింతుసత్ప్ర
భూ॥౧౯॥

మ॥ అనివార్యాగమజాలమందు భవదీయానం
త కళ్యాణవ।ద్గుణ బృందంబులు బెల్లు చెప్పబ
డెతత్పూర్ణత్వముఁగ్రిస్థతి। న్గనలేకెందుననుండి
క్రిమ్మరియె వాక్యశ్రేణి చిత్తంబుతో। ననుచోంత
త్సదటంచుఁ జెప్పబడియెన్ వ్యక్తంబుగా సత్ప్ర
భూ॥౨౦॥

మ॥ సరపిన్ భూతగణంబు దేవలనన్సం

భూతమాదేనిచే। పరివృద్ధింగను దేనియందణగు
నో బ్రహ్మంబదేయంచు నీ। పరతత్వంబను మాన
వృత్తియు యతోవాయన్నహో వాక్యము। బరగందె
ల్పివెయట్టి నిన్నుమునులో భాషించెదన్ సత్ప్ర
భూ ॥౨౧॥

చ॥ బొదవి పరస్పరం బఖిలభూతములుం గ
రుణారసంబు। నెమ్మదికడు ప్రేమయుం బడసి మె
త్రిని వృద్ధిని జెందుచుండె తత్పదములమా గుణ
ద్వయము చారుభవ తత్కృపచేతగాదె పెం। పొ
దవుచునుండె దివ్యమహిమోజ్జ్వల సర్వశరణ్యస
త్ప్రభూ ॥౨౨॥

చ॥ జనకుడవీవు నీవలన సంభవమొందితి మె
ల్ల వారమే। పునదగు మైత్రినొండొరులమున్ సహ
జన్ములయట్లు సంగగా। ననిశము నీదు దివ్యమహి
మానుభవం బొనరించునట్లుగా। ననుకృపసేయవే
యఖిలనాయకసర్వశరణ్య సత్ప్రభూ॥౨౩॥

ఉ॥ తల్లులు పిల్లలున్నరియు దంపతులొండొరు
గూడి వేడ్కతో। నుల్లసిలంగ ప్రేమయు శిశూద
యమందె తదీయరక్షకై। తల్లికిరోజ మద్ధములు
దారొకనజేసి జగంబుబ్రోచు నీ। సల్లలితప్రభా

వమునుసన్నుతి సేయుచునుందు సత్ప్రభూ॥౨౪॥

చ॥ దనరు పనుల్ ఘటించుటకు తావక సృష్టపదార్థజాలముం। బెనగొను ప్రేమచేననుభవించుట కింద్రియవర్గమిచ్చి నే। స్మనమును బుద్ధినిచ్చి మరి మంచివివేకమొసంగి వీనినే। ల్పనికి స్వతంత్రితన్వదిలి వైచితివీజనులందె సత్ప్రభూ॥౨౫॥

మ॥ అరయన్ సత్త్వరజస్తమోగుణము లత్యాసక్తి నీ సేవకున్। గరణీయంబుల కాత్మరక్షకును గల్గంజేసితొనంత ము। పక్రరుద్రై వేరొనరించు వారలను చక్రంజేయుచున్ బోధించు నీకరుణాసారము నెంతచెప్ప సినువేడక్ గొల్చెదన్ సత్ప్రభూ ॥౨౬॥

మ॥ స్వమతంబం దనివార్యమైతగు మహావాక్యంబులంబట్టి ధాన్యుయుద్ధ్వంబు పవిత్రభూతము ననీనామంబునుం గొందరు మతేజోమయుడంచుగొందరు దయార్ద్రచయుండంచుం గడుం। దమిచే కొందరనంత దివ్యమహిమాధారుండటంచున్ సముద్యమ్ములై కొందరు నిన్నెకాకోలు తురీభాత్రీజనుల్ సోదరుల్। సమతస్వరలు వీరి కెల్లపిత వెంచ న్నవేకా సత్ప్రభూ ॥౨౭॥

ఉ॥ నీవొనరించు గోళముల నేకములెంచ ధరా
నులల్పముల్। దీపిలసిల్లు భూజనులు తెల్విని ని
న్నొలువంగజేసితా। వారిని స్వార్థలోకముల వా
రికి నెంతటి తెల్వినిచ్చితో। యాఃమహాత్ములెంత
మహిమానుభవంబొనరింతు రోకోర భూతావళి
కెల్లనిన్నొలుచునంతటి భాగ్యమికెద్ది సత్ప్రభూ॥ ౨౮॥

చ॥ కుతుక మెసంగగా పతులకుం బతి పిశిత
లైనవారికి। శితవల దేవతాతతికి జెన్నగు దైవత
మైన నిన్ను మ। ద్గతియనుచుం దలంచినను గల్గు
నె మొక్ష భయంబులైన న। చ్యుత జగదీశ దివ్యమ
హిమోజ్జ్వల సర్వశరణ్య సత్ప్రభూ॥ ౨౯॥

మ॥ పరమేశుండవశేషలోకసృజనన్ బైరొప్పి
యప్పావనో। పరిలోకంబులవారి నేయనక స్వాప
జ్ఞానులన్ మర్త్యులం। బరిపాలించుచు బ్రోచు
చుందువు సర్వత్రాణ దీక్షాధురం। ధర సర్వే
శ్వర మత్కృతానుగత చేతస్కుండ ధుండస।
త్కరుణానిత్య సు నీపయిందలపు గల్గంజేయవే స
త్ప్రభూ॥ ౩౦॥

మఱియు॥ ఉ॥ భాతిగనీము సృష్టిని ప్రవర్తిలు
చున్నడిన భూగరాశిలో। జాతిక నాజ్ఞ జాప్రయు

సద్భ్రాతృప్రీతి పరస్పరానుకం। పాతిశయాప్తి మాన
వులకాగుణ మన్నింటగల్గజేయుటన్। భూతసహా
యులైనరులు బొల్చిరి నీకృపగల్గి సత్ప్రభూ॥౩౧॥
మ॥ అనుకంపాగుణమిద్ది నాడవు మనుష్య
శ్రేణికిన్ సర్వచే। తనరక్షాస్థితికల్లు నీవొసగు
టం దన్యద్యులనొన్యసం। జనిత స్నేహ సహాయ
తావనకళా సంపూర్ణులై ప్రాణిర। తుణబుద్ధిం
దనరారుచుండిరిగదా సర్వప్రదా సత్ప్రభూ॥౩౨॥
మ॥ మనుజశ్రేణికి నీవొసంగు ననుకంపన్
చక్రవర్తుల్పరా। తనులుర్విన్ పశుపక్షిముఖ్యమ
గు భూతశ్రేణికిం గూమిన్పెం। పునగట్టించిరివై
ద్యశాలలెలమిన్ పోషించిరింక న్నరుల్। గనియు
న్నారలదీక్షనీమహిమ దెల్పన్నక్యమే సత్ప్రభూ॥౩౩
మ॥ దనరంగొందరు మానవోత్తములు రక్త
క్షాజనప్రీతిగా। ఘనసత్రంబులు నన్నదానములు
భిక్షాదానముల్ చెర్పులీ। యనుకంపాగుణకృత్య
ము ల్పలుపుచుఁ ద్రాసన్నుణంబీవొసం। గినదౌగా
దెదరంబెనీదుకరుణన్ గీతింపగా సత్ప్రభూ॥౩౪॥
మ॥ అతిరూఢంబుగ జ్ఞానరూపుడవు నీవంచు
న్మహోబాక్యసం। తతిదెల్పున్మరిజ్ఞానముం దెలియ

విద్యాజాలముం గన్గజే। సితివా విద్యలుని న్నెఱుం
గులకు గాజెన్నోంచ వానిన్నను। గ్రత జెప్పంజదివిం
ప మనుష్యులకు వేడ్కల్ జూపునీవిచ్చునా। యత
మహా మేల్గయ నీదు సత్కరుణ యెంతైయున్నదో
సత్ప్రభూ॥ ౩౫॥

చ॥ కనదనుకంపనీవొసగి గావగ మనుష్యులు
దుష్టులైతమం। బునను రజోగుణంబునను మోహి
తులై యితరేతరోగ్రహ। న్నిబడుచుం మరంచు కరు
ణించి క్షమార్పణమిచ్చినాడవం। దునరులాండో
రుల్గలసి తోడగుచుండురుగాదె సత్ప్రభూ॥ ౩౬॥

చ॥ వితతభయాపదాతుర నిరుపేదను గన్గొని
సత్వరాత్ముడై। ప్రతిఫలవాంఛగోరకయె వైగొని
బోవితదీయ సౌఖ్యసు। స్థితికతితృప్తిఁ మురిసి ప్రియ
ము జెందునరుండనుకంపచేత గూర్చి వి తదాప్తినీ
కరుణ జెప్పదరంబగునెట్లు సత్ప్రభూ॥ ౩౭॥

చ॥ ఇదియునుగాక లోకమున నెట్టి దయాగు
ణకృత్యములున్నరుల్। వదలకొనపరతృప్తిగని వారికి
సద్గతిగూర్తురంచు త। స్సదమల శాస్త్రముల్
హృదయసాక్షియుదప్పక చెప్పుచుండె దె। ల్పదర
మె. నీవదాన్యతను భద్రగుణాంబునిధాన సత్ప్రి

భూ॥ ౩౮॥

చ॥ ఒనరగ పంచభూతముల నోషధుల న్దలు
గంగ జేసి చే। తనులకు తృప్తిమైకొలిపి దానరో
గుల జేయువాఁడవీ। వనుపమ సత్కృపానుయుఁడ
వాదిమమూర్తివి సర్వలోకర। క్షణుడవు సర్వ
కర్తవనిశంబును నిన్నుభజింతు సత్ప్రభూ॥౩౯।

ఉ॥ భూరిశుభాన్వితంబు రసపూరితమై వెళ
యంజగంబు నా। నారచనాచమత్కృతి నొనర్చిన
మేటివి నీవె దివ్యవా। గ్ధోరణి మర్త్యసంతతులకుం
గలిగించి భవన్మహత్త్వముల్। వారక గన్గొనెంచు
టకు ప్రాజ్ఞుల జేతువు నీవె సత్ప్రభూ॥౪౦॥

చ॥ తనవలె సర్వభూతముల దాగను చుండుట
యన్యదేగతిం। దనయెడనుండగా దలచు దానటు
లన్యులపట్లనుంటయుం। జనహితమీగుణాద్వయము
శాస్త్రములం గనుపట్టె నీవు నీ। మనుజుల కెల్ల ని
చ్చితివి మామకచిత్తము నీగుణాద్వయిన్। బనివడి
యుండునట్లుగ కృపామతి సేయగదయ్య సత్ప్రభూ॥౪౧॥

చ॥ చులకగ భావ్యనర్ఘపరిపూజనభీతినరుం
ప సూర్ణమిం। పలరె నదెద్దియున్న భవదాజ్ఞకు

లోనివి థావిసంగతుల్। వెలయగ నీకధీనమయి
విశ్వవిధానము జెల్లునిట్లు ని। స్తులగతిమించు నీశ
రణుజొచ్చుటయేకద సర్వశక్తిగుం। కలిత దయా
నిధీ భువనకారణ కారణ దేవసత్ప్రభూ॥౪౨॥

చ॥ ఇనకరరీతిహేతి నెసగించి మహామహానిధి
యైన ప్రీరవ। ర్యునికొలస్త్రసంధ్యరుచియోజక్రమం
బున దూలునాశయున్। గొనకొను ప్రేమయున్
ప్రియము గొల్పువిలాసవతీసుధాతిమో। హానత
నువిభ మైకకళలైందవ సత్కళలట్లు క్షీణమౌ। న
నిశమునిన్భజించునరుహర్షకళల్ ధ్రువమౌను స
త్ప్రభూ॥౪౩॥

చ॥ మెరుపువలెందళుకుగననుమించినశించు
జగత్పదార్థముల్। వరసుఖజన్యహర్షమును వా
విరినస్థిరసంప్రకాశమౌ। నరయుగదుఃఖజాల జని
తార్తియునస్థిరనేత్రధారయౌ। స్థిరుడవునీవెకా
క కలదేమరియెద్దియునైనసత్ప్రభూ॥౪౪॥

ఉ॥ పొందునె నీగుణానుభవ భూమినిదక్క జ
గత్పదార్థకాం। తుందగులొందుపూరుషుడఖం
డతతానుపమానమానితా। నందముతండులాశ్ర
యముననంగనుగాకలయూరనూకచే। జెందునెత్తు

ప్తినెవ్వఁడు నచింత్య గుణాంబునిధాన సత్ప్ర
భూ॥౪౫॥

ఉ॥ శ్రీకరవస్తుసంభృత మచింత్య రసాభ్యు
దయంబు హాసలీ। లాకలనాకరోజ్జ్వల విలాస
వతీసుత బంధువర్ణమై। ప్రాకటరీతిచేత గనుప
ట్టిన స్వర్ణము నీప్రపంచమౌ। దేశవరోసి స్సూ
గులు వసించను వెల్లనుపుట్టవెట్టని। నైకమనస్కు
లైగొలుతురెట్టిదోనిమహిమంబు సత్ప్రభూ॥౪౬॥

మ॥ అలఘుజ్ఞానము నీవొసంగమును లయ్యా
ర్థంబు బ్రాపించి నిశ్చలులై నీయెడరక్తులై ని
నుమది నంధించిహర్షింతురు। జ్వలరక్తిప్రదతా
వకీన సుగుణాస్వాదోదయద్రక్తికే। వలమైమీర
ప్రపంచ రక్తి యది యాస్వాద్యంబకో సత్ప్ర
భూ॥౪౭॥

ఉ॥ నిత్యానిత్యముం గని యనిత్య జగత్తును
రోసి నిత్యునిం। బ్రీత్యహామ్ము భజించు మునిపం
క్తికిసంపదతిస్ఫురన్మనో। ధృత్యభిపూర్తిపై కొలు
వుదివ్యదయాబ్ధిపిసర్వలోకసం। స్తుత్యుడవప్రమే
య గుణాధుర్యుడే పీశిత పిశకోటికిన్। నిత్యము ని
ట్లు పెంపెసగు నిన్గొలుతు న్పరమేశ సత్ప్ర

భూ॥౪౮॥

చ॥ వినుతరసాభిరంజితము. విశ్రుతరూపవిచి
త్రివస్తువై। దనరుజగంబొనర్చి తవిదానిభజింపక త
ద్విధాయతు। స్సిను భగవంతుని స్వరముని స్పరి
పూర్ణరసాశ్రయున్మనుల్। పనివడిగొల్తురట్టిపని
భాగ్యముగాదెదలంప సత్ప్రభూ॥౪౯॥

ఉ॥ మానుగ నీవొసంగిన సమంచిత బుద్ధియు
నింద్రియంబులున్। మానసముస్వివేకము సమాన
రసైకవిభాసురప్రపం। చానుభవార్థమే యను
చు నాత్మదలంపగ *వల్వదింక నీ। ధ్యానమొనర్ప
సాధనములై యపవర్గలుగాదె సత్ప్రభూ॥౫౦॥

ఉ॥ కర్మమొనర్చువారలకు కాయములెన్ని
యునేగునంత త। త్కర్మఫలించి యాత్మలకుగా
ఢపుతెల్వి జనించి దానిచే। నమ్మిలిమీర నీపదము
నందు వసించునటంచు కొందరీ। ధర్మము దెల్పు
చుందురుగదా జగదాదరణీయ సత్ప్రభూ॥౫౧॥

మ॥ క్రమజన్మంబులు మిథ్య యీభవమునం
గాంక్షించనీతిప్రకా। రమునన్వర్తిలి భక్తినెన్నొ
లుచుచోరంజిల్లునేదివ్యవా। గమునాత్మన్గనునంచు
కొందరును పశ్చాత్తాపముంజెందిదెం। దమున

న్నినున్నని రూఢత ప్రతతచేసి నమ్మ చోనీకటా! క్షమ
నాత్మల్ గనునంచు కొందరను వకార్ణించ్రుగా స
త్ప్రభూ॥౫౨॥

మ॥ జడునంబాపిని ఘోరపాతకుడ నస్మాత్పా
తక స్తోత్రమున। సఫలంజేసి పవిత్రుజేయుటకు ప
శ్చాత్తాపముంజాలదే। పడు కర్మంబులెరుంగ
నీవిధి దలంపన్నీ పద ప్రాప్తియె। కడనే నెకు
డ సత్కృపారసము లొలుకంజేసి నీధ్యానమిం
పసరంగల్గగజేయవే సుగుణసౌధాంభోనిధీ సత్ప్ర
భూ॥౫౩॥

మ॥ సకలవ్యాపకుడవుగాక నీను శాస్త్రిం
బుల్ హృదాకాశమం దవ్యక్తతా పాసుడటంచు బ
లుకు సకలాంతర్యామి యంచెన్ను పా। తకవ
ర్తిన్ గను మూఢుడం జడుడ. తద్ధర్మంబులన్నెర
తా వకసద్ధ్యాన మొసంగి బ్రోవుము జగద్భద్ర
ప్రదా సత్ప్రభూ॥౫౪॥

మ॥ అరయంగొందరు ముక్తి నాగ భవద్దైక్యం
బంత్రు సాయుజ్యము। దురారులొందరు కొంద
రధికం నినుగన్గొంచున్విలాసైకమా। పరగం బందుట
యంత్రు నీమహిమ నాస్వాదించుచుం జెంతను। స్థి

రులాటంమరు కొందరీశ సకలశ్రేయస్కరా స
త్ప్రభూ॥౫౫॥

ఉ॥ నీసేథులిట్లు మోక్షనియతి న్బహురీతియ
టంత్రు తత్పరి। జ్ఞానమొకింతయుం దెలియజాలనె
రుంగను సేయనంతక। ళ్యాణగుణప్రభావము ద
యాసముదంచిత దృష్టిజూచి సీ। ధ్యానమొసంగి
ప్రోవుమఖిలావనతత్పరశీల సత్ప్రభూ॥౫౬॥

మ॥ అమితాఘాస్పదుడన్ మనంబును మరో
న్మత్తప్రచారంబు ఘో। రము దుర్వృత్తియుతం
బు చర్యలహహా భ్రష్టస్వభావాగతి। మనమయం
చున్ భయమయ్యె సర్వదురితవ్రాతంబుదూలింప
సీ। కరుణసీధ్యానమొకం డొసంగ నదిగల్గంజేయ
వె సత్ప్రభూ॥౫౭॥

ఉ॥ నీవుత్రిలోకనాథుడవు నీవుసమస్తగుణా
కరుండవున్। నీవె గుణప్రదాతవల నీగుణముల్
దెలియంగనేతున్ నే। కేవలదుష్టవర్తనుడ కిల్బిష
చిత్తుడ నీమహాత్మ్యమున్। వాపిరిదెల్పగాగలదె వా
కుహారి భవదీయ దివ్యస। ద్భావనమైన ధ్యా
నమును బాల్పడ సేయగదయ్య సత్ప్రభూ॥౫౮॥

చ॥ సతతమనర్గళదేహమున శాశ్వతమాత్మవ

నంచువేళ సు। స్థితమతిన్నిన్ను గొల్వవలె దేహా
బాసినయప్పుత్రావశా। న్ఖ్యతమహిమాను భూతికా
దవుట భవదీయ పదంబటంచుసం। తతముసుశా
స్త్ర)సంతతిమనస్ఫుటసాక్షియు దెల్పుచుండెనా।
శ్రితముగనట్టిశైల్విదయఁసేయవె సర్వశరణ్య సత్ప్ర
భూ॥౫౯॥

మ॥ తనుసంధిస్ఫుట భేదియౌ చరమసంతా
పంబు లేనప్పుడే। మునుగంబారుచు బెంధువై యః
యుపంబుల్ దూలకున్నప్పుడే। కనుగ్రుడ్లంధములౌ
చుబోరగిలి నీ[illegible]దప్పకున్నప్పుడే। యనిశంబ ప్రతి
ష్ఠా ప్రభావుడవు సర్వాధారుడౌనిన్నుబా। యని
డెందంబునొసంగి పాతకము మాయంజేయవే స
త్ప్రభూ॥౬౦॥

10041